ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 28: సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో నిర్వహించిన బంగారు మైసమ్మ తల్లి పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు జ్ఞాపకార్థం ఆయన కుటుంబస భ్యులు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, కౌన్సిలర్ కుర్ర చైతన్య, పార్టీ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వింజం శ్రీధర్, నూనె రవికుమార్, దొనేటి సైదులు, చిరంజీవి, ప్రవీణ్, షహీద్, సైదులు, భిక్షం, దయాకర్‌రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న రాబర్ట్ సింగ్

చిట్యాల, ఏప్రిల్ 28: చిట్యాల జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ క్షత్రియ ఆదివారం పరిశీ లించారు. పోలింగ్ స్టేషన్‌లో సౌకర్యాల వివరాలను గురించి స్థానిక తాసీల్దార్ కృష్ణను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదాబాబు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు..నలుగురికి గాయాలు

డివైడర్ ఎక్కిన ఆటో

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 28 : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దేవరకొండకు చెందిన నుంచి నలుగురు వ్యా పారులు జాతరల్లో చిన్న,చిన్న వస్తువులు అమ్మకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్లలో జరిగే జాతరలో వస్తువులు అమ్మకోవడానికి దేవరకొండ నుంచి బయల్దేరారు. మార్గమధ్యంలో చిన్న అడిశర్లపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఆటోను బలంగా ఢీకొట్టింది. దాంతో ఆటోలో డివైడర్‌ను ఎక్కడంతో ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు కిందపడి తీవ్రగాయాలయ్యా యి. అదే సమయంలో వెనుక నుంచి ఎలా ంటి వాహనాలు రాకపోవడంతో త్రుటిలో నలుగురు వ్యక్తులకు ప్రాణాలతో బయటపడ్డారు.

ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

భూమి పూజ చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 28 : పట్టణంలోని గాంధీనగర్ కాలనీలోగల ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుడు లక్ష్మీ గణపతిశాస్త్రి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు కోలా సైదు లు మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, జాస్తి జయశంకర్, బంటు సైదులు, సాధినేని శ్రీనివాస్‌రావు, కర్నాటి ప్రభాకర్, మెరుగు రోశయ్య, గౌరు నవీన్, ఇనుగుర్తి మోహన్‌రావు, గాయం ఉపేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కొత్తగా చేసిందేమీలేదు

- బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలనే భర్తీ చేసింది
- నిరుద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకే ఎమ్మెల్సీగా బరిలోకి దిగుతున్నా
- విద్యావేత్త పాలకూరి అశోక్‌కుమార్

విలేకరులతో మాట్లాడుతున్న పాలకూరి అశోక్ కుమార్

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 28 : ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలనే భర్తీ చేసి తామే ఇచ్చామని గొప్పలు చెబుతున్నదని విద్యావేత్త పాలకూరి అశోక్‌కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకు తాను నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా దిగుతున్నానని తెలిపారు. గ్రూప్– 2 పోస్టులను తగ్గించారని, వాటిని పెంచాలని డిమాండ్ చేశారు. తాను 20 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడిగా, అధ్యాపకుడిగా అనేక సేవలు అందించానని, వేల మంది పేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ ఇస్తూ విద్యను అందించానని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఇప్పటికీ నిరుద్యోగుల సమస్యలు అలానే ఉన్నాయన్నారు. నిరుద్యోగుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని, నిరంతరం ప్రభుత్వంపై పోరాడితేనే వారి సమస్యలు ఓ కొలిక్కి వస్తాయనే దృఢ సంకల్పంతో ఉన్నానని చెప్పారు. ప్రభుత్వాల పని తీరు నిర్లక్ష్యంగా ఉన్నదని, అందుకే నిరుద్యోగుల గొంతుకగా ప్రశ్నించేందుకు స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీగా బరిలోకి దిగుతున్నానని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | చౌటుప్పల్ : 9182777638

చెరువు మట్టి అమ్మకం

- మూడ్రోజులుగా సాగుతున్న దందా
- పట్టించుకోని అధికారులు

ట్రాక్టర్‌లో మట్టిని పోస్తున్న జేసీబీ

చెరువులో జేసీబీ వద్ద క్యూలో నిల్చొన్న ట్రాక్టర్లు

త్రిపురారం, ఏప్రిల్ 28 : మండలంలోని బాబుసాయిపేట గ్రామ చెరువులో నుంచి కొందరు మట్టి తీసి రైతులు, దళారులకు అమ్ముకుంటున్నారు. కొందరు అక్రమార్కులు మూడ్రోజులుగా చెరువులో నుంచి మట్టిని తీసి అమ్ముకుంటున్నా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు. జేసీబీతో ట్రాక్టర్ నిండా మట్టిని పోసినందుకు రూ.300 తీసుకుంటున్నారని వారే మట్టిని తొలితే దూరాన్ని బట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని, పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి ప్రతిఫలం లేదని రైతులు పేర్కొంటున్నారు. మట్టి విక్రయించే వారు మాత్రం అధికారులకు డబ్బులు ఇచ్చి అనుమతి తెచ్చామని చెబుతున్నారని, డబ్బులు ఇస్తేనే మట్టి ఇస్తుమన్నామని పలువురు రైతులు పేర్కొన్నారు.

రైతులు, గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ ఇలా సొంత గ్రామంలోనే డబ్బులిచ్చి ఉన్న చెరువులోనే మట్టిని కొంటే నష్టపోతున్నామని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎవరికీ అనుమతి లేదు

చెరువు మట్టి తోలుకోవడానికి అనుమతి ఇవ్వలేదు. అనుమతి కోసం ఎవరూ మా వద్దకు రాలేదు. చెరువు వద్దకు వెళ్లి మట్టి తవ్వితే చర్యలు తీసుకుంటాం.

- కేశవులు, డీఈ,ఇరిగేషన్ శాఖ

గాగిళ్లాపురంలో బొడ్రాయి ప్రతిష్ఠ

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, ఏప్రిల్ 28 : మండలంలోని గాగిళ్లాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ (నాభిశిల) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ వేర్వేరుగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం యాపలపాయతండా తుల్జా భవానీ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాంనాయక్, ఎంపీపీ పార్వతీచందునాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమల వెంకటయ్య గౌడ్, సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, ఆరెకంటి రాములు, గంగిడి కొండల్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, భయ్య మహేశ్ రామకృష్ణ, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, నాయకులు బద్యా నాయక్, నాగేశ్వర్‌నాయక్, మకట్‌లాల్, కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

గ్రామీణ ఉత్సవాలతో ఐక్యత పెంపు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, ఏప్రిల్ 28: గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని భాస్కర్లబాయిలో బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు వడ్డె సైదిరెడ్డి, గుండమల్ల పురుషోత్తం, పల్నాటి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ధైవ భక్తితోనే మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 28 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం బుడమర్లపల్లిలో సీతారామ చంద్రస్వామి ,ధ్వజ స్తంభ శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీంపాషా మాజీ సర్పంచ్ కారింగు పార్వతమ్మాజానయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు సహదేవరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చెదురుపల్లి సైదులు, జానకీరాం,శివ, నాగరాజు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

తిప్పర్తి, ఏప్రిల్ 28 : సిలార్‌మియాగూడెం గ్రామానికి చెందిన జక్కలి మాధవి ఆరేండ్ల క్రితం పశువులను మేపుతుండగా పిడుగుపాటుకు మృతి చెందింది. ఆమె ప్రభు త్వం నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును మాజీ సర్పంచ్ యర్రమాద కవితా నరేందర్‌రెడ్డి మృతురాలి తల్లిదండ్రులు ముత్యాలు, సైదమ్మకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో లింగారెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పరామర్శ

త్రిపురారం, ఏప్రిల్ 28: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లంపల్లి జానయ్యకు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం జానయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, షేక్ హుస్సేన్, అనుముల వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

పార్టీలు మారే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు : బీఆర్ఎస్

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 28: అధికార దాహంతో పార్టీలు మారే నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ప దేండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ లో ఉన్న నాయకులు అధికారం కోల్పోయిన తరువాత రాజకీయ స్వార్థంతో పార్టీకి వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్ ను ంచి కాంగ్రెస్‌కు వెళ్లే నాయకులను నమ్మవద్దని అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.

నేటి నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

నకిరేకల్, ఏప్రిల్ 28 : నకిరేకల్ పట్టణంలోని ఐశ్వర్యసాయి మందిరం వార్షికోత్సవానికి ముస్తాబైంది. 29న సోమవారం ఉదయం 6 నుంచి 7 గంటల వరకు సాయినాథుని అభిషేకం, గోపూజ, సౌందర్యలహరి పారాయణం, అమ్మవారికి పుష్పార్చన, సాయంత్రం 7 గంటలకు సద్గురు సాయినాథుని పాద పూజ, మండల భజన, అఖండ భజన నిర్వహించనున్నారు. 30న 108 కలశాలతో రుద్రాభిషేకం, హోమం, జగద్గురువులు ఆదిశంకరాచా్య సీతారామ చంద్ర గోపాలకృష్ణ మఠ పీఠాదీశ్వరులు పరమహంస పరివాజ్రకా చార్య యోగానంద సరస్వతి స్వామిలచే ప్రవచనం,108 నైవేద్యాలతో నివేదన, మధ్యాహ్న హారతి అనంతరం భక్తులచే పుష్పాభిషేకం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. సాయంత్రం 7 గంటలకు ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా భజనలతో, కోలాటాలతో రథయాత్ర నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 28: మండల కేంద్రానికి చెందిన మహేశ్వరం సోమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆయన కుటుంబానికి ఆదివారం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండి వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబుజాని, సోమయ్య పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 28 : మండలంలోని తడకమళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1993–94 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 30 యేండ్ల తర్వాత కలుసుకున్న మిత్రులంతా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకొనే రోజుల్లో చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు. కొమ్ము సైదులు, రమేశ్, నాగేశ్వర్‌రావు, మల్లారెడ్డి, జానకీరెడ్డి, ప్రభాకర్, రామస్వామి, గోపాల్ నాగిరెడ్డి, యాదిగిరి, లలిత, శోభారాణి, లక్ష్మి, శ్రీదేవి, నాగమణి, ఆదిలక్ష్మి, రమాదేవి, జనార్దన్ పాల్గొన్నారు.

ఆకారంలో..

శాలిగౌరారం : మండలంలోని ఆకారం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేశారు. శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : తడకమళ్ల హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

శాలిగౌరారం: ఆకారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

దేశానికి పట్టిన మోదీ గ్రహణాన్ని వదిలించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 28: దేశానికి పట్టిన మోదీ గ్రహణాన్ని వదిలించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్లలో మోదీ ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని, ఇప్పుడు దొంగే దొంగ అనే రీతిలో దయ్యాలు, వేదాలు అల్లుతున్నట్లుగా మోదీ వ్యవహారం ఉందన్నారు. దేశంలో మోదీ పీడ తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తుందన్నారు. మోదీమరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. రాముడు, మతం పేరుతో ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. రూ.60 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి ధారాదత్తం చేశారని విమర్శించారు.

కేవలం మాటలతోనే కాలం వెళ్లదీసే బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, నాయకులు రవినాయక్, మల్లుగౌతంరెడ్డి, బావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రెమడాల పరశురాములు, కోడి రెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వీడిన వారికి బుద్ధి చెబుతాం

- బీఆర్ఎస్ యువజన నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన నాయకులు

మర్రిగూడ,ఏప్రిల్ 28 : వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నుంచి కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం సీనియర్ నాయకుడు చల్లం వెంకటేశ్,యంజాల యాదగిరి అన్నారు. మండలంలోని తమ్మడపల్లిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లు అధికారాన్ని అనుభవించి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడుతున్న నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అలాంటి వారి వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుంచి గులాబీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా పార్టీ మారడం లేదని మధ్యలో వచ్చిన వారే బీఆర్ఎస్‌ను మోసం చేసి వెళుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ సత్తా చాటుతుందన్నారు. సమావేశంలో మైనారిటీ సెల్ నాయకులు మహ్మద్ షరీఫ్, హైమద్, బీఆర్ఎస్‌వీ నాయకులు దామెర వెంకటేశ్, డి.సంజీవ, అనిల్, సీహెచ్.రమేశ్ పాల్గొన్నారు.

అజిలాపురంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

ఉత్సవ నిర్వహణ దాతలను సన్మానిస్తున్న గ్రామస్తులు

మర్రిగూడ, ఏప్రిల్ 28 : మండలంలోని అజిలాపురంలో బొడ్రాయి ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవం గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో బొడ్రాయికి పాలు, జలాభిషేకాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మూడేండ్లుగా ప్రతిష్ఠోత్సవాలు నిర్వాహణకు సహకరిస్తున్న రామిడి నర్సిరెడ్డి–సుజాత దంపతులను బీఆర్ఎస్ నాయకుడు రొక్కం భాస్కర్‌రెడ్డి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అజిలాపురం పుల్లయ్య,మెగావత్ రమేశ్,అఖిల్ రెడ్డి, విజేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలి



రావిరాల ప్రకాశ్, దోర్నాల శ్రీనివాస్, ఆంజనేయులు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 28: పద్మశాలీలు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ సంఘ నాయకులు పిల్లల మర్రి రవికుమార్, తిరందాసు వేణు, పున్నారాములు, నారని సత్యనారాయణ అన్నారు. మిర్యాలగూడ నందిపాడ్‌లో ఆదివారం జరిగిన నిర్వహించిన సంఘం సమావేశంలో సంఘం పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ కలిసి సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం పట్టణాధ్యక్షుడిగా రావిరాల ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల శ్రీనివాస్, కోశాధికారిగా ఆంజనేయులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందర్‌రెడ్డి, చిలుకూరిబాలు, చిలుకూరి శ్యామ్, భావండ్ల పాండు, స్టీరింగ్ కమిటీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి

- సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు

నకిరేకల్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నకిరేకల్, ఏప్రిల్ 28: సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు సూచించారు. నకిరేకల్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం సమాచార హక్కు వికాస సమితి(ఎస్‌హెచ్‌వీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన సమాచార హక్కు చట్టం–2005పై అవగాహన సదస్సు, ప్రస్తుత పరిస్థితులు–భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా తాను కమిషనర్‌గా ఉన్న కాలంలో ఏ రోజు కేసులను ఆ రోజు పరిష్కరించేవాడినని, తన హయాంలో 7 వేలకు పైగా కేసులను పరిష్కరించానని గుర్తుచేశారు. ఈ చట్టంలో రాజకీయ నాయకులు సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సదస్సులో ఎస్‌హెచ్‌వీఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు కోటగిరి దైవాదీనం, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బైరు సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు యర్రమాద హేమలత, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధమల్ల జయంత్, బోగరి రామకృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి శంకర్ పాల్గొన్నారు.